సీపీ కార్యాలయానికి తరలివచ్చిన బాల్కొండ మండలవాసులు

వినాయక్‌నగర్, మార్చి 27: బాల్కొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన పలువురు గురువారం సీపీ కార్యాలయానికి తరలివచ్చారు. అక్కడే రెండు గంటలపాటు నిరీక్షించారు. తమ గ్రామానికి చెందిన రెండు కులాల మధ్య జరిగిన గొడవతో.. ప్రత్యర్థి కులం వారు తమపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు మీడియా ఎదుట వాపోయారు. పూర్తి వివరాలు తెలుపడానికి వారు నిరాకరించారు. ఈ విషయమై పోలీసులు కూడా ఏమీ తెలుపకపోవడం చర్చనీయాంశంగా మారింది.

'మా భూమి' రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

ధర్పల్లి, మార్చి 27: డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టనున్న లక్ష కిలోమీటర్ల రథయాత్ర కరపత్రాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్పల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 14వ తేదీన ఆదిలాబాద్‌లో యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. మూడు సంవత్సరాల మూడు నెలల పాటు యాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మహిపాల్, కిషన్, సాయి, నర్సయ్య, రమేశ్, మధుర్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో చలో ఢిల్లీ..

ఖలీల్‌వాడి, మార్చి 27: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న తలపెట్టిన చలో ఢిల్లీ పోస్టర్లను జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో నగరంలోని కేర్ డిగ్రీ కాలేజీలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరాల సుధాకర్ మాట్లాడుతూ.. బీసీ హక్కుల సాధన కోసం 'మేమెంతో.. మాకు అంత వాటా' అనే నినాదంతో చేపట్టనున్న కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బూస ఆంజనేయులు, పోల్కం గంగాకిషన్, కరిపె రవీందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

కంఠేశ్వర్, మార్చి 27: బీసీ ఉద్యోగుల సంఘం డైరీని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బూస ఆంజనేయులు, బీసీ సంక్షేమశాఖ అధికారి ప్రవంతి, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కరిపె రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షులు కరిపె మధుసూదన్, భూమన్న, సుధాకర్, ఉత్తమ్, నర్సయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.4.67లక్షలకు వార సంత వేలం

పొతంగల్, మార్చి 27: మండల కేంద్రంలో తై బజార్ వేలాన్ని గురువారం నిర్వహించారు. వార సంతను రూ.4.67లక్షలకు మండల కేంద్రానికి చెందిన గంధపు గంగారాం దక్కించుకున్నాడని కార్యదర్శి చంద్రకాంత్ తెలిపారు. రోజువారీ సంతకు నిర్ణయించిన మేర ధర రాకపోవడంతో వాయిదా వేశామని, తిరిగి శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కారోబార్ నాగేశ్ పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఇందల్వాయి(డిచ్‌పల్లి), మార్చి 27: గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. డిచ్‌పల్లిలోని ఘన్‌పూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి విలీన సభను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు, శివబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట కార్మిక జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు జోహార్లు అర్పించారు. సభలో నాయకులు యాదయ్య, శివబాబు, భూమన్న, శ్యాంసన్, వెంకన్న, సాయినాథ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కంజర జడ్పీహెచ్‌ఎస్‌కు అల్మారాల వితరణ

ఖలీల్‌వాడి(మోపాల్), మార్చి 27: మండలంలోని కంజర జడ్పీహెచ్‌ఎస్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రూ.50 వేల విలువ చేసే ఐదు అల్మారాలను గురువారం వితరణ చేశారు. ఈ సందర్భంగా దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు విజయరావు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక జీపీ ఏర్పాటుతోనే రాంనగర్ అభివృద్ధి

బాజిరెడ్డి కృషి ఎంతో ఉన్నది.. బీఆర్ఎస్ నాయకుల వెల్లడి

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్, మార్చి 27: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటుచేయడంతోనే రాంనగర్ అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ నాయకుడు స్వామి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన పలువురు పార్టీ నాయకులతో కలిసి గురువారం విలేకరులతో మాట్లాడారు. 'నమస్తే తెలంగాణ'లో బుధవారం వచ్చిన కథనంతో అధికారులు గ్రామంలో నీటి ఎద్దడి తీర్చేందుకు బోరు వేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు జిలానీ మాట్లాడుతూ.. అప్పటి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గ్రామాన్ని పట్టించుకోలేదని ఆరోపణలు చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ మరో వీడియో ను పోస్టు చేశారు. గ్రామానికి బాజిరెడ్డి గోవర్ధన్ రూ.45 లక్షలు మంజూరు చేయడంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు తెలిపారు. వైకుంఠధామాన్ని నిర్మించినట్లు చెప్పారు. అప్పట్లో తాగునీటి సమస్య లేదన్నారు. ప్రస్తు తం రాంనగర్ గుట్ట ప్రాంతంలో 150 కుటుంబాలు పెరిగాయని, దీంతో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. రాంనగర్‌ను నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని అధికారులు ప్రయత్నించగా.. బాజిరెడ్డి చొరవ తీసుకొని విలీనం కాకుండా కృషి చేశారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున, తగిన నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని సూచించారు. అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నిధులు మంజూరైనా.. బోరు వేయించడంలో జాప్యంపై కథనం రాసి వెలుగులోకి తెచ్చిన నమస్తే తెలంగాణకు ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు ఖాజాబాయ్, రజక్‌ఖాన్, నయీం, గఫర్ అస్లంఖాన్, షేక్ యూనుస్, వేణు, దిగంబర్, చోటూ ఖాన్ పాల్గొన్నారు.

హామీల అమలుకు కలెక్టరేట్ ఎదుట ధర్నాలు

ముగిసిన రాష్ట్ర రైతు సంఘం సభలు

ఖలీల్‌వాడి, మార్చి 27: కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఏప్రిల్ 8న కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించాలని రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. నగరంలో మూడు రోజులుగా నిర్వహించిన సభలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా 109మందితో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. 14తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. 55 సంవత్సరాలు నిండిన రైతులకు రూ.10వేల పెన్షన్ అందించి ఆరోగ్య కార్డులు, ఎకరాకు రూ.రెండు లక్షల పంట రుణం, సాదా బైనామా దరఖాస్తుదారులకు పట్టాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం ఏర్పాటు చేసి, పంటల నిల్వకు గోదాములు నిర్మించాలని తీర్మానించారు. సభలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి సర్వే చేపట్టాలని వినతి

కోటగిరి, మార్చి 27: మండలంలోని లింగాపూర్ శివారులో ఉన్న అడ్కాస్ లింగమయ్య గుట్ట సమీపంలో సర్వే నంబర్ 36లో ప్రభుత్వ భూమిని సర్వే నిర్వహించాలని లింగాపూర్ గ్రామస్తులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ గంగాధర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. అక్కడ 13.30 ఎకరాల భూమి ఉండగా.. కొంత కబ్జాకు గురైందని ఆరోపించారు. వెంటనే సర్వే చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పండిత్‌రావు పటేల్, మాజీ సర్పంచ్ దేగం హన్మంతు, భీంరావుపటేల్, శ్రీధర్, గైని రాములు, గంగారాం, నగేశ్, సైదయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్ తీరుపై ఆగ్రహం

కోటగిరి, మార్చి 27: లింగాపూర్ గ్రామంలో గోదాం నిర్మాణం చేపట్టాలని మహాజన సభలో తీర్మానించినా.. సొసైటీ చైర్మన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంటూ ఆ గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్తపల్లి సొసైటీ మహాసభ సభను చైర్మన్ సునీల్‌కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. కొత్తపల్లిలో రైస్‌మిల్లుకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ఏడాది క్రితం తీర్మానం చేసినా.. ఇప్పటి వరకూ ఎందుకు కట్టించలేదని మండిపడ్డారు. ప్రహరీ లేక రైస్‌మిల్లుకు భద్రత కరువైందన్నారు. గోదాం నిర్మించకుంటే ధర్నా చేపడుతామని రైతులు హెచ్చరించారు. సంఘం తరపున ఐదెకరాల భూమి కొనుగోలు చేయాలని తీర్మానించారు. అనంతరం కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సామాజిక చైతన్యం నాటకం

సుభాష్‌నగర్, మార్చి 27: సామాజిక చైతన్యం నాటకమని, విద్యార్థులు నాటకాలు రూపొందించడం అభినందనీయమని తన్మయి ఆర్ట్స్ థియేటర్ బృందాన్ని డీఈవో పార్థి అశోక్ అభినందించారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం పురస్కరించుకొని సంస్కారభారతి ఇందూరు, ట్రస్మా, తన్మయి ఆర్ట్స్ థియేటర్స్ సంయుక్త అధ్వర్యంలో రాజీవ్‌గాంధీ అడిటోరియంలో రామాయణ నేపథ్య సాంఘిక నాటిక 'అసుర వేదం' తన్మయి బృందం సాంఘిక నాటిక 'చదువు' నాటికలను గురువారం ప్రదర్శించారు. విద్యార్థుల్లో నాటక ఆసక్తిని పెంపొందించడానికి కృషి చేసిన నాటక బృందాన్ని డీఈవో అభినందించారు. ట్రస్మా గౌరవ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, తన్మయి వ్యవస్థాపక అధ్యక్షులు సుదర్శన్, కిషోర్, సంస్కార భారతి తెలంగాణ ప్రాంత ప్రతినిధులు నిరంజన్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ లావాదేవీలు సమీక్షించాలి

పొతంగల్, మార్చి 27: విశాల సహకార పరపతి సంఘం లావాదేవీలను సలహా కమిటీ సభ్యులు ప్రతినెలా సమీక్షించాలని సభ్యులు కోరారు. పొతంగల్ విశాల సహకార పరపతి సంఘం మహాజన సభను అడ్మినిస్ట్రేటీవ్ అధికారులు ఎండీ రియాజుద్దీన్, వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గత పాలకవర్గ నిర్లక్ష్యం, సీఈవో అలసత్వంతో సొసైటీ భారీ నష్టాల్లో కూరుకుపోయింది. దీనిపై ఫిర్యాదులు రావడంతో విచారణ చేపట్టి పాలకవర్గాన్ని రద్దు చేసి, సీఈవోను తొలగించారు. గతంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై లెక్క తేల్చడానికి, సంఘం కార్యకలాపాలు పరిశీలించడానికి తొమ్మిది మందితో సలహా కమిటీని గురువారం ఏర్పాటుచేశారు. వీరిలో ముగ్గురిని ఆడిట్ చేయడానికి నియమించారు. సమావేశంలో ఇన్‌చార్జి సీఈవో శివాజీ, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కంఠేశ్వర్, మార్చి 27: వేతనాలు పెంచాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి, యూనియన్ గౌరవ అధ్యక్షుడు రమేశ్‌బాబు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 69 జీవోను అనుసరించి కార్మికుల వేతనాలు తగ్గిస్తారనే ప్రచారంతో కార్మికుల్లో తీవ్ర మానసిక ఆందోళన పెరుగుతున్నదన్నారు. డ్రైవర్లకు ప్రభుత్వం గతంలో పెంచిన వెయ్యి రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచని పక్షంలో ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు భూపతి, ఏకనాథ్, పుణ్య, శివ, సంజీవ్, శ్యామ్, జనార్దన్ కార్మికులు పాల్గొన్నారు.

ఏడుగురికి జైలు శిక్ష ..

బోధన్ రూరల్ , మార్చి 27: 2018లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో బోధన్ ఉమ్మడి మండలంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారికి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి పూజిత జైలు శిక్ష విధించినట్లు బోధన్ రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల సమయంలో పోలీసులపై దురుసుగా ప్రవర్తించడంతోపాటు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారనే అభియోగం మేరకు ఎడుగురు వ్యక్తులకు న్యాయమూర్తి ఆరు నెలల సాదారణ జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికీ రూ.5 వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

అష్టముఖి కోనేరు వద్ద ఏర్పాట్లు పూర్తి

ఎడపల్లి,మార్చి 27:జాన్కంపేట్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద అష్టముఖి కోనేరులో ఈనెల 29న శనివారం అమవాస్య సందర్భంగా భక్తులు స్నానమాచరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో గింజు పల్లి వేణు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అష్టముఖీ కోనేరులో స్నానమాచరించి మూలవిరాట్టును దర్శించుకుంటే దోషాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయని ఆలయ పురోహితుడు కొండమాచారి తెలిపారు.

గురుకుల కళాశాలలో ప్రవేశాలు

ఎడపల్లి, మార్చి 27: 2025-26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని టీజీఆర్‌జేసీ కోఆర్డినేటర్ గంగాశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025లో పదో తరగతికి పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఈనెల 24 నుంచి ఏప్రిల్23 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కళాకారులకు సహకారం అందిస్తాం

ఆర్మూర్‌టౌన్, మార్చి27: ప్రపంచ రంగస్థలం దినోత్సవం సందర్భంగా పట్టణంలోని చిందు భాగవతం కళాకారులను లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో గురువారం సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. లయన్స్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న చిందు భాగవతం కళను బతికేంచేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై ఫిర్యాదు

ఎస్సైకి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాక్లూర్, మార్చి 27: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆరోపణలు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ నందిపేట్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పార్టీ నందిపేట్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ డైరెక్టర్ వెల్మల్ రాజన్న, సీనియర్ నాయకులు బాలగంగాధర్, కొత్తూరు సర్పంచ్ బాబురాజ్, శ్రీనివాస్, దారం సురేశ్, ఎర్రటి మోహన్, బాబుసాయి, ప్రవీణ్, వార్డు మెంబర్లు నాని, సాయిలు, గంగాధర్, రాజశేఖర్, అశోక్, రవి, బుజ్జి, సాగర్, సాయి రెడ్డి, ముత్యం, ప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

రెంజల్, మార్చి 27: సాటాపూర్ తెలుగు, ఉర్దూ మీడియం యూపీఎస్ పాఠశాలను బోధన్ సబ్ కలెక్టర్ బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులతో చదివించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఇసుక క్వారీల పరిశీలన

బోధన్/ బోధన్ రూరల్, మార్చి 27: బోధన్ డివిజన్‌లో ప్రభుత్వం అనుమతించిన ఇసుక క్వారీల నుంచిగాని, ఇతర క్వారీల నుంచిగానీ వే బిల్లులు లేకుండా ఇసుక రవాణాచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. బోధన్ మండలంలోని సిద్దపూర్, ఖండ్‌గామ్ శివారులోని మంజీరా నదీలో ఇసుక క్వారీలను గురువారం ఆయన పరిశీలించారు. ఇసుకలోడుతో వెళ్తున్న ట్రాక్టర్, టిప్పర్లను ఆపి వే బిల్లులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. వే బిల్లులు లేకుండా, అధిక లోడ్‌తో ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

దొడ్డు రకం ధాన్యానికీ బోనస్ ఇవ్వాలి

బోధన్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ లక్ష్మణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ శంకర్

నవీపేట విండో సభలో మాట్లాడుతున్న చైర్మన్ న్యాలకంటి అబ్బన్న

బోధన్/బోధన్ రూరల్, మార్చి 27: దొడ్డు రకం ధాన్యానికీ రూ.500 బోనస్ ఇవ్వాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సాలూర మండలంలోని సాలంపాడ్ గ్రామంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను సొసైటీ చైర్మన్ గోనుపాటి బ్రహ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సొసైటీ కార్యదర్శి కార్ల శ్రీనివాస్ సొసైటీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను మహాజన సభలో చదివి వినిపించారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ దాసరి అంతయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ సొసైటీ చైర్మన్ ఉద్మీర్ లక్ష్మణ్, బోధన్ ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్ ప్రారంభించారు. సొసైటీ సీఈవో ఉమాకాంత్ దేశ్‌ముఖ్, సొసైటీ డైరెక్టర్లు పోశెట్టి, భాస్కర్, తోకల సాయన్న, హీర్యా నాయక్, బీర్కూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు ఇవ్వాలని తీర్మానం

నవీపేట, మార్చి 27: ఫత్తేనగర్ గ్రామ రైతులకు పాత పద్ధతిలో పంట రుణాలు ఇవ్వాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. నవీపేట సహకార సంఘం మహాజన సభ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న అధ్యక్షతన నిర్వహించారు. ఫత్తేనగర్ రైతులకు సొసైటీ ద్వారా గతంలో పంట రుణాలను ఇచ్చే వారని, ప్రస్తుతం కూడా రుణాలను ఇవ్వాలని, రైతులకు రూ.రెండు లక్షల రుణాలు మాఫీ చేయాలని తీర్మానించారు. సీఈవో మహేశ్ వార్షిక నివేదికను చదివి వినిపించారు. సొసైటీ వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్లు , రైతులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

రెంజల్, మార్చి 27: సాటాపూర్ తెలుగు, ఉర్దూ మీడియం యూపీఎస్ పాఠశాలను బోధన్ సబ్ కలెక్టర్ బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులతో చదివించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఇసుక క్వారీల పరిశీలన

బోధన్/ బోధన్ రూరల్, మార్చి 27: బోధన్ డివిజన్‌లో ప్రభుత్వం అనుమతించిన ఇసుక క్వారీల నుంచిగాని, ఇతర క్వారీల నుంచిగానీ వే బిల్లులు లేకుండా ఇసుక రవాణాచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. బోధన్ మండలంలోని సిద్దపూర్, ఖండ్‌గామ్ శివారులోని మంజీరా నదీలో ఇసుక క్వారీలను గురువారం ఆయన పరిశీలించారు. ఇసుకలోడుతో వెళ్తున్న ట్రాక్టర్, టిప్పర్లను ఆపి వే బిల్లులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. వే బిల్లులు లేకుండా, అధిక లోడ్‌తో ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, KUNDETI BHULATHA D/o. KUNDETI MOHAN (Old name) H.No. 4-26, Ramannapet (Vill), Velpur (M), Nizamabad (Dist) has been Changed my Surname/ Name BOMMA ROHINI W/o. BOMMA KRANTHI KUMAR (New Surname/name)

NTZ - 338421

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇసుక క్వారీల ఏర్పాటుకు చర్యలు

నవీపేట/మాక్లూర్, మార్చి27: నవీపేట మండలంలోని నాళేశ్వర్, నిజాంపూర్ వాగులో గురువారం ఇసుక క్వారీలను తనిఖీ చేసినట్లు తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. భూగర్భ గనుల శాఖ ఏడీ విజయ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో వాగులో క్వారీలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడ్తున్న పనులకు ఇసుకను అందుబాటులో ఉంచేందుకు క్వారీలను ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.

మాక్లూర్ మండలంలోని వల్లభపూర్, చిక్లీ, గుంజిలి గ్రామాల శివారులో ప్రభుత్వ పనుల కోసం ఇసుక పాయింట్లను మైన్స్, రెవెన్యూ అధికారులు గుర్తించారు. కార్యక్రమంలో గిర్దావార్ షఫీ, సర్వేయర్ కిషన్, మైన్స్ అధికారులు పాల్గొన్నారు.

నగరంలోని ఐదో టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న తన గన్‌మన్ ఆజార్ నివాసంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సీపీ సాయి చైతన్య పాల్గొన్నారు.

వీడీసీ సభ్యుల రిమాండ్

వేల్పూర్, మార్చి 27: మండలంలోని వెంకటాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సంజీవ్ గురువారం తెలిపారు. వెంకటాపూర్‌కు చెందిన బచ్చు గంగాధర్ ఇంటిని అక్రమంగా నిర్మించుకున్నాడని వీడీసీ సభ్యులు ఈనెల 25న ఉదయం 5 గంటలకు బ్లేడ్ ట్రాక్టర్‌తో కూల్చివేశారు. ఈ సంఘటనపై బచ్చు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను అదే రోజు అదుపులోకి తీసుకొని కోర్టుకు తరలించారు. పరారీలో ఉన్న రిక్క ఆనందం, గూడెల్లి ముత్తెన్న, తోపారపు రామదాసును గురువారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపించామని తెలిపారు. వీడీసీలు చట్ట వ్యతిరేక పనులు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

ఆలయ హుండీ చోరీ

మాక్లూర్, మార్చి 27: ఒడ్యాట్‌పల్లి ఒడ్డెటమ్మ ఆలయంలో చోరీ జరిగినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మీసాల రవి తెలిపారు. బుధవారం అర్ధరాత్రి ఆలయంలోకి ప్రవేశించిన దుండగులు హుండీని పగలగొట్టి సుమారు రూ.10 వేల నగదు అపహరించినట్లు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మోర్తాడ్, మార్చి 27: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య గురువారం ప్రారంభించారు. ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.40లక్షలతో ఈపనులు చేపడుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకెట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, శేఖర్, గంగారెడ్డి, గడ్డం నర్సారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

శక్కర్‌నగర్, మార్చి 27: ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనలో భాగంగా గురువారం బోధన్ పట్టణ